నేడు హిమాయత్‌నగర్‌కు మంత్రి శ్రీధర్‌బాబు రాక

మొయినాబాద్ రూరల్, ఫిబ్రవరి 19: మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్‌లో మంగళవారం జరిగే కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశానికి రాష్ట్ర ఐటీ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరు కానున్నారని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని పార్టీ ఎమ్మెల్యేలు కూడా హాజరవుతారని, నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్‌లో శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

ఛత్రపతి శివాజీకి ఘన నివాళి

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివాజీ గొప్ప సాహస వీరుడని, ఆయన పోరాట పటిమ అందరికీ ఆదర్శ ప్రాయమని కొనియాడారు.

మోదుగు పుష్పం.. హోలీకి సిద్ధం


యాచారం మండలం బాషమోని గూడలో రోడ్డు పక్కన ఉన్న మోదుగు చెట్టు నిండా పూలతో అలరిస్తోంది. ఆకులు లేకుండా మొత్తం పూలతో నిండి ఉండడంతో అంతా ఆసక్తిగా చూస్తున్నారు. హోలీ పండుగకు మోదుగు చెట్టు పూలను సిద్ధం చేసిందని వ్యాఖ్యానిస్తున్నారు.

- యాచారం, ఫిబ్రవరి 19



- నామినేటెడ్ పోస్టుల భర్తీకి కాంగ్రెస్ కసరత్తు
- ఉమ్మడి జిల్లాలో భారీగా ఆశావహులు
- రేసులో పలువురు మాజీ ఎమ్మెల్యేలు
- ఆర్టీసీ చైర్మన్‌గా సుధీర్‌రెడ్డి పేరు పరిశీలన!
- ఎన్నికల్లో ఓడిన వారిలో సైతం ఆశలు

నామినేటెట్ పోస్టులపై కాంగ్రెస్ నేతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చేలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని భావిస్తోంది. గత ఎన్నికల్లో అవకాశాలు దక్కని వారితో పాటు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని పార్టీ భావిస్తోంది. అయితే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందిన కొందరు నేతలు కూడా ఈ పోస్టులను ఆశిస్తున్నారు. వారంతా పదవుల కోసం పార్టీ ముఖ్యనేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.



పదవుల పండుగ!



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి) : పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండడంతో వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తిచేయాలని భావిస్తోంది. సోమవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కీలక నామినేటెడ్ పోస్టుల విషయంలో అధిష్ఠానంతో కూడా చర్చించనున్నట్లు సమాచారం. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇటీవలే 54 నామినేటెడ్ పోస్టులను రద్దు చేసిన విషయం తెలిసిందే. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన నామినేటెడ్ నియామకాల న్నింటినీ కూడా రద్దు చేసింది. ప్రస్తుతం రాష్ట్ర స్థాయి పోస్టులతో పాటు జిల్లాస్థాయి, ఇతర పోస్టులు భారీగానే ఉన్నాయి. అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థతో పాటు పెద్ద సంఖ్యలో ఉన్న మార్కెట్‌కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఆలయ కమిటీలకు కొత్త పాలక వర్గాలను నియమించాలని నిర్ణయించారు. దీంతో ఈ పోస్టుల కోసం ఉమ్మడి జిల్లాలోని సీనియర్ కాంగ్రెస్ నేతలతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులు కూడా ఆశగా ఎదురుచూస్తున్నారు. గత ఎన్నికల్లో అవకాశాలు దక్కని వారితో పాటు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని పార్టీ భావిస్తోంది.

రాష్ట్రస్థాయి పోస్టులకు...

రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులకు ఉమ్మడి జిల్లా నుంచి ఎక్కువ డిమాండ్ ఉంది. మాజీ ఎమ్మెల్యేలు కోదండరెడ్డి, వంశీచంద్‌రెడ్డి, మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పోస్టులు ఆశిస్తున్నారు. సుధీర్‌రెడ్డికి ఆర్టీసీ చైర్మన్ ఇస్తారనే ప్రచారం సాగుతోంది. అంతేకాకుండా సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది.


ముఖ్యనేతల చుట్టూ ప్రదక్షిణలు

నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్న వారంతా ఇపుడు పార్టీ ముఖ్య నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేల వద్దకు వెళ్లి తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యేలు లేని చోట ఎక్కువ నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని కూడా పార్టీ భావిస్తున్నట్లు తెలిసింది. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లు త్యాగం చేసిన వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. గత ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి కొందరికి నామినేటెడ్ పోస్టు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి వారి సంఖ్య ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎక్కువగానే ఉంది. అయితే వీరందరికీ నామినేటెడ్ పదవులు ఇవ్వడం కాంగ్రెస్ నాయకత్వానికి పెద్ద సవాల్‌గా మారనుంది. ఎన్నికల్లో టికెట్లు త్యాగం చేసిన వారితో పాటు పార్టీ కోసం కష్టపడుతున్న అనేకమంది పదవులు ఆశిస్తున్నారు. ఇక నామినేటెడ్ పోస్టుల భర్తీలో సామాజిక సమీకరణాలు కూడా కీలకం కానున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నుంచి కూడా జాబితా తీసుకుంటున్నారు. హామీలు ఇచ్చిన వారి జాబితాను తీసుకుని మదింపు చేస్తున్నారు.

రేస్‌లో వీరే..

రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, మల్‌రెడ్డి రామిరెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, బడంగపేట మేయర్ పారిజాత, చేవెళ్లకు చెందిన వసంతం, దర్శన్, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన రాచమల్లు సిద్ధేశ్వర్, జ్ఞానేశ్వర్, ముంగి జైపాల్‌రెడ్డి, వికారాబాద్ జిల్లాలో సత్యనారాయణ, కొండల్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కిషన్ నాయక్, ఎర్రవల్లి జాఫర్, అబ్దుల్ రావూఫ్, నందారం ప్రశాంత్, నీరజా బాల్‌రెడ్డి, రవిగౌడ్, కృష్ణారెడ్డి, కృష్ణప్రసాద్, హన్మంత్ ముదిరాజ్, నందారం ప్రశాంత్ తదితరులు చైర్మన్, వైస్ చైర్మన్ లేదా డైరెక్టర్ పోస్టులు ఆశిస్తున్నారు.

ఇక వికారాబాద్ జిల్లాలో రాష్ట్రస్థాయి పోస్టుల రేస్‌లో పలువురు ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. అలాగే జిల్లాలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిసె లక్ష్మణ్‌తో పాటు సీనియర్ నేతలు మహిపాల్ రెడ్డి, నర్సోత్తమరెడ్డి తదితరులు నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉంటే గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చెందిన మధుయాష్కీ గౌడ్, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్లార్), భీంభరత్, మైనంపల్లి హన్మంతరావు, తోటకూర వజ్రేష్ యాదవ్, నరేందర్ కూడా నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్నారు. మరి, వీరిలో ఎవరికి అవకాశాలు దక్కుతాయో వేచి చూడాలి.



శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు మెయిల్

- హైజాకర్ల ముప్పు పొంచి ఉందని సందేశం
- ఈ నెల 16, 19వ తేదీల్లో రెండుసార్లు పంపిన వైనం
- నిందితుడిని బెంగళూరులో అదుపులోకి తీసుకున్న పోలీసులు


వైభవ్ తివారి

శంషాబాద్, ఫిబ్రవరి 19 : శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సోమవారం తెల్లవారుజామున ఓ బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. హైజాకర్ల నుంచి ఎయిర్‌పోర్టుకు ముప్పు పొంచి ఉందని, విమానాశ్రయం గేట్లు తెరవకూడదని, ఒకవేళ తెరిస్తే ప్యాసింజర్లను హైజాకర్లు చంపేస్తారని అందులోని సారాంశం. కాగా, ఆ మెయిల్ పంపిన వ్యక్తి బిహార్‌కు చెందిన వైభవ్ తివారీగా పోలీసులు గుర్తించారు. అతడు బెంగళూరులో స్థిరపడగా కొవిడ్ సమయంలో ఐటీ ఉద్యోగం కోల్పోవడంతో మానసిక సరిగా లేదని తెలిపారు. అయితే, అతడు ఫిబ్రవరి 15న ఉదయం 6.56 నిమిషాలకు ఒక మొయిల్, ఆ తర్వాత 19న తెల్లవారుజామున (సోమవారం) 2.32 నిమిషాలకు మరో మొయిల్ చేశాడు. ఈమేరకు అప్రమత్తమైన పోలీసులు బెంగళూరులోని అధికారులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, అతడు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఫేక్ మెయిల్ చేసినట్లు అధికారులు గుర్తించారు. నిందితుడిపై 385, 507 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

'స్కాన్ ఎనర్జీ అండ్ పవర్' పరిశ్రమలో అగ్ని ప్రమాదం

- కొందుర్గులో ఘటన.. ముగ్గురికి గాయాలు
- షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగిందన్న యాజమాన్యం



కొందుర్గు/ చౌదరిగూడ 19 : కొందుర్గు శివారులోని 'స్కాన్ ఎనర్జీ అండ్ పవర్' పరిశ్రమలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. బిహార్‌కు చెందిన ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని షాద్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు, కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. పరిశ్రమలోని 4వ పర్నేస్(కొలిమి) వద్ద సోమవారం మధ్యాహ్నం 1.30 ప్రాంతంలో భారీ శబ్ధంతో పేలుడు సంభవించింది. వెంటనే మంటలు చెలరేగడంతో పరిశ్రమ అంతటా దట్టమైన పొగ అలుముకొంది. కార్మికులు భయంతో వెలుపలికి పరుగులు తీశారు. కొద్దిసేపటి తర్వాత అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. పరిశ్రమను తహసీల్దార్ రమేశ్‌కుమార్, రూరల్ సీఐ వెంకట్‌రెడ్డి, ఎస్సై కృష్ణయ్య సందర్శించి, యాజమాన్యం, కార్మికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించిందని పరిశ్రమ యాజమాన్యం తెలిపింది. ప్రమాదంలో కార్మికులు చనిపోయి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ పరిశ్రమలో పేలుడు సంభవించి కార్మికులకు గాయాలైన ఘటనలున్నాయి. యాజమాన్యం మాత్రం పేలుడు ఘటనల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి : కలెక్టర్


బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ శశాంక్

రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి19: ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బాధితుల నుంచి ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం కార్యక్రమంలో దాదాపు వివిధ సమస్యలపై ప్రజల నుంచి 114 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు రైతులు తమ సమస్యలను నేరుగా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ శశాంక్ తెలిపారు. వివిధ శాఖల అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, డీఆర్ఓ సంగీత, జిల్లా అధికారులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నులి పేద్దాం..!

- 1-19 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు
- 8,09,357 మందికి మాత్రలు లక్ష్యం
- వారం పాటు నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం
- నేడు జాతీయ నులి పురుగుల నివారణ దినం




ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 19 : జిల్లాలో నులి పురుగుల సమస్యతో సతమతమవుతున్న చిన్నారుల సంఖ్య పెరుగుతోంది. ఈ పురుగులు పిల్లల పొట్టలో చేరి ఎదుగుదలను శాసిస్తున్నాయి. రక్తహీనతతో పాటు పోషక లోపాన్ని కలిగిస్తున్నాయి. వీటి నిర్మూలనను సవాలుగా తీసుకున్న ప్రభుత్వం ప్రతి ఏటా రెండుసార్లు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా జిల్లాలో నులిపురుగుల మాత్రలు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే 9లక్షల పైచిలుకు మాత్రలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు చేరుకున్నాయి. నులిపురుగుల సంక్రమణను నిరోధించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ చర్యలు చేపడుతోంది. మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు చేస్తుంది. జిల్లాలో 1-19 ఏళ్లలోపు ఉన్న 8,09,357 మందికి ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని లక్ష్యంగా నిర్దేశించింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే జిల్లాలోని 42 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ఆధ్వర్యంలో 406 మంది ఏఎన్ఎం, 1,368 మంది ఆశాలు, సూపర్‌వైజర్లకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ మాత్రలను ఆయా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీలకు సరఫరా చేశారు.

అపరిశుభ్రతే కారణం..

వాస్తవానికి మనిషి పేగుల నుంచి పోషకాలను గ్రహించి వృద్ధి చెందే పరాన్న జీవులే నులి పురుగులు. ముఖ్యంగా పిల్లల్లో ఏలిక పాములు, నులి, కొంకి పురుగులుగా ఉంటాయి. ఆరుబయట ఒట్టికాళ్లతో ఆడుకోవడం ద్వారా, చేతులు శుభ్రం చేసుకోకుండా భుజించడం, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయడం, అపరిశుభ్రమైన పరిసరాల వల్ల వ్యాప్తి చెందుతుంది.

నులి పురుగులను నివారించేందుకు..

షూ ధరించడం, భోజనానికి ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయొద్దు. పండ్లు, కూరగాయలను శుభ్రం చేసి తినాలి. పరిశుభ్రమైన నీటిని తాగాలి. ఆరుబయట మల విసర్జన చేయరాదు. ఆహార పదార్థాలపై మూతలు పెట్టాలి. వీధుల్లో విక్రయించే ఆహారాన్ని భుజించరాదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

పిల్లలపై ప్రభావం..

నులిపురుగులతో పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం, రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, బలహీనంగా మారడం, తీవ్రమైన కడుపునొప్పి, విరేచనాలు కలుగుతాయి. దీంతోపాటు శారీరక, మానసిక పెరుగుదల తగ్గిపోతుంది. అల్బెండజోల్ మాత్ర వేసుకోవడం ద్వారా వీటిని నిర్మూలించవచ్చు.

మాత్రల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి



పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో 1-19 ఏళ్లలోపు 8,09,357 మందికి మాత్రలు వేయించాలని లక్ష్యంగా నిర్దేశించాం. తల్లిదండ్రులు తప్పక తమ పిల్లలకు మాత్రలు వేయించాలి. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలి.

- డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి

మాత్రలు ఎప్పుడు వేయాలంటే..

అల్బెండజోల్ మాత్రలను పిల్లలు మధ్యాహ్నం భోజన తిన్న తర్వాతనే వేయాలి. ఎట్టి పరిస్థితుల్లో ఖాళీ కడుపుతో వేయకూడదు. మాత్రలు వేసుకున్న తర్వాత తాగేందుకు సురక్షితమైన నీటిని సమృద్ధిగా అందించాలి.

మాత్రలు వేసుకోవడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలూ తలెత్తవు. ఎక్కువ నులి పురుగులు ఉన్న పిల్లలు ఈ మాత్రలు వేసుకున్నప్పుడు కాస్త కడుపులో నొప్పి, వాంతి వచ్చినట్లు, కళ్లు తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే దీని గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేనే లేదు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా ఈ మాత్రలు వేయించాలి.

ఛత్రపతి శివాజీ జీవితం ఆదర్శం

● ప్రజాప్రతినిధులు, నాయకులు
● శివాజీ జయంతి సందర్భంగా ఘన నివాళి



మొయినాబాద్ రూరల్ : చిలుకూరులో ఛత్రపతి శివాజీ విగ్రహంతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకుడు సీఎస్ రంగరాజన్, తదితరులు

చేవెళ్ల, ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. సోమవారం శివాజీ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమలలు వేసి ఘనంగా నివాళ్లులర్పించారు. అనంతరం పట్టణలో శివాజీ చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. అలాగే కౌకుంట్ల, దామరిగిద్ద తదితర గ్రామాల్లో యువకులు శివాజీ చిత్రపటాల వద్ద నివాళులర్పించి ర్యాలీ నిర్వహించారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, మండల యువనాయకులు మల్లారి



ఇబ్రహీంపట్నం : శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న హిందూ సంఘాల నాయకులు

వైభవ్‌రెడ్డి, నాగర్జున్‌రెడ్డి, బిజెపి కార్యకర్తలు శ్రీనివాస్, ఆశోక్, మధుసుదన్‌రెడ్డి, కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మొయినాబాద్ రూరల్ : హిందువుల ఐక్యత కోసం పరితపించిన మహోన్నత యోధుడు శివాజీ అని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్ తెలిపారు. శివాజీ జయంతిని పురస్కరించుకొని చిలుకూరు బాలాజీ దేవాలయంలో ఆయన చిత్రపటంతో ఆలయంలో ప్రత్యేక ప్రదక్షణలు చేశారు. అలాగే హిమాయత్‌నగర్‌లో శివాజీ విగ్రహానికి భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి



మంచాల : ఆరుట్లలో శివాజీ విగ్రహం భూమిపూజ కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్, తదితరులు

అర్పించారు. బీజేపీ చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంజర్ల ప్రకాష్‌తో పాటు పలు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ : శివాజీ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పెదవేడు మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజుగౌడ్, జనార్ధన్‌గౌడ్, విఠల్ గౌడ్, శ్రీధర్‌గౌడ్, కృష్ణగౌడ్, నారాయణరెడ్డి, శివారెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్ : శివాజీ హిందూ ధర్మానికి వన్నె తెచ్చాడని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలోని శివాజీ విగ్రహానికి ఎమ్మెల్యే శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి, మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీ దేశాల అంజమ్మ, నాయకులు మామిడి జనార్ధన్‌రెడ్డి, బాబర్‌ఖాన్, ఎర్రొళ్ల జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో...

శివాజీ జయంతిని మున్సిపాలిటీలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. సాయంత్రం శివాజీ విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. ఏబీవీపీ నాయకులు శివకుమార్‌చారి, నరేష్‌చారి, మురళి, రాంజీ, రాజు గౌడ్, రాఘవేందర్, హర్షవర్ధన్, సందీప్, రఘు, కృష్ణ, శేఖర్, నీలకంఠం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట : మండల కేంద్రంలో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. శివాజీ యూత్ ఆధ్వర్యంలో చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలలువేసి నివాళులర్పించారు. సభ్యులు నరేష్, పవన్, శ్రీకాంత్, శివ గౌడ్, ఆంజనేయులు, సత్తయ్య తదితరులున్నారు.

ఇబ్రహీంపట్నం : హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించిన శివాజీని ప్రజలు ఏనాడూ మరువరని హిందూ సంఘాల నేతలు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి చిన్న చెరువుకట్టపై ఉన్న శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హిందూ సంఘాల నాయకులు బొగ్గ వరపు రమేష్, శశిధర్, చంద్రశేఖర్, విజయ్, శ్రీనివాస్, బాగారెడ్డి, బాల్‌రాజ్ తదితరులున్నారు.



చేవెళ్ల : ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం, తదితరులు

ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో..

ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరె కటికసంఘం ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు దండేటి కార్ రవి, నాయకులు లక్ష్మణ్, హరినారాయణ, శివకుమార్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

మంచాల : ఆరుట్లలో శివాజీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అంగడి చౌరస్తాలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఎంపీటీసీ చీరాల రమేష్, కావలి శ్రీనివాస్, మాజీసర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రమణారెడ్డి, నూతనగంటి శేఖర్, సురేష్, పున్నంరాము, శేఖర్, మధు, సాయిగౌడ్, హరీష్, కేశవ్, విజయ్, బాలకృష్ణ, నూకం బాల్‌రాజ్, మడుపు క్రాంతి, కందాల నరేష్, కంబాలపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు/కడ్తాల్/తలకొండపల్లి : శివాజీ గొప్ప సాహస వీరుడని, ఆయన జీవితం, పోరాట పటిమ అందరికి ఆదర్శ ప్రాయమని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్‌చైర్మన్ దుర్గయ్య, ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము అన్నారు. హిందుసామ్రాజ్య స్థాపనకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆమనగల్లు పట్టణంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూర్యవంశ ఆరెకటికె సంఘం అధ్యక్షుడు మల్కేడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాడ్గుల రోడ్డులోని శివాజీ పార్క్‌లో గల విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆరెకటికే సంఘం నాయకులు రమేశ్, విజయ్, నిరంజన్, యాదిలాల్, శ్రీధర్, బబ్లు, శంకర్, సుభాష్, కార్తీక్ నాగులు, తదితరులు పాల్గొన్నారు. కడ్తాల మండల కేంద్రంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు క్యామ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏబీవీపీ నాయకులు మురళీ, నరేందర్, మహేశ్, అశోక్ రెడ్డి, విజయ్, మహేందర్ రెడ్డి, నాయకులు అర్జున్, తరుణ్, సాయి, శివ, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. శివాజీ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. నాయకులు పద్మ అనిల్, శ్రీకాంత్ యాదవ్, గణేశ్, రమేశ్, బాలకృష్ణ, తిరుపతయ్య, శేఖర్‌రెడ్డి, శ్రీనివాసాచారి, ప్రసాద్, సత్యం, లక్ష్మణ్‌రావు, వినోద్, యాదయ్య, శ్రీశైలం, నర్సింహ, వినోద్, విజయ్, తదితరులున్నారు.

షాద్‌నగర్ రూరల్ : హైందవ జాతి పరిరక్షణ కోసం శివాజీ నిరంతరం పాటు పడ్డారని బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మద్దూరి అశోక్ గౌడ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామంలో ఏర్పాటుచేసిన శివాజీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. యువజన సంఘం సభ్యులు విగ్రహం ఏర్పాటు కోసం తనను సంప్రదిస్తే వెంటనే



ఆమనగల్లు : జయంతి వేడుకల్లో పాల్గొన్న రాంపాల్, దుర్గయ్య, శ్రీను, రాము తదితరులు

రూ.1.60వేలు విరాళం ఇచ్చి విగ్రహం ఇప్పించినట్లు తెలిపారు. మద్దూరి ఫౌండేషన్ తరఫున పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు. కొండల్‌రెడ్డి, మురళీయాదవ్, అశోక్ యాదవ్, యాదయ్య, రమేష్, మధు తదితరులున్నారు.

కందుకూరు : శివాజీ ఆశయాలకు అనుగుణంగా యువత పయనించాలని మండల కేంద్రంలోని నవతరం యూత్ అధ్యక్షుడు ఎం.మహేందర్‌రెడ్డి, ఏబీవీపీ మండల కన్వీనర్ సాయికిరణ్‌లు కోరారు. సోమవారం మండల కేంద్రంలో శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



షాబాద్ : పెదవేడులో శివాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్

క్రైం కార్నర్

చనిపోతూ నలుగురి జీవితాల్లో వెలుగులు

● బ్రెయిన్‌డెడ్ అయిన కానిస్టేబుల్ అవయవాల దానం
● సేకరించిన జీవన్‌దాన్ సంస్థ ప్రతినిధులు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 19: బ్రెయిన్‌డెడ్‌కు గురైన ఓ కానిస్టేబుల్ తాను చనిపోతూ ఓ నలుగురి జీవితాల్లో వెలుగు నింపాడు. ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి సమీపంలోని నాగంపల్లి గ్రామానికి చెందిన మేకల శ్యాంసుందర్(41)ఎల్బీనగర్ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. ఈక్రమంలో జనవరి 27న ఇంట్లో ఒక్కసారిగా స్పృహతప్పి కిందపడిపోయాడు. కుటుంబసభ్యులు ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రిలో చేర్పించారు. 22రోజులుగా చికిత్స అందించినప్పటికీ అతడి ఆరోగ్యం మెరుగుపడలేదు. బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు ఆదివారం వైద్యులు ప్రకటించారు. దాంతో జీవన్‌దాన్ సంస్థ ప్రతినిధులు అతడి కుటుంబసభ్యులతో మాట్లాడి.. అవయవదానంపై అవగాహన కల్పించారు. వారు అంగీకరించటంతో శ్యాంసుందర్ లివర్, కంటి శుక్లాలను సేకరించారు.

ట్రాక్టర్‌కింద పడి జీపీ కార్మికుడి మృతి

● నర్సరీలో నీరు పోసేందుకు వెళుతుండగా ప్రమాదం



కిష్టయ్య (ఫైల్)

చౌదరిగూడ, ఫిబ్రవరి, 19: మండల పరిధిలోని తూంపల్లిలో గ్రామ పంచాయతీ కార్మికుడు ట్రాక్టర్ కింద పడి మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. తూంపల్లికి చెందిన అల్లం కిష్టయ్య(55) నాలుగేళ్లుగా గ్రామ పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా సోమవారం నర్సరీలో నీరు పోసేందుకు ట్రాక్టర్‌పై వెళ్తుండగా, మార్గమధ్యలో రోడ్డు మూల మలుపు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పడంతో కిష్టయ్య ట్రాక్టర్‌కింద పడి మృతిచెందాడు. డ్రైవర్ చంద్రయ్య నిర్లక్ష్యంగా నడపడం వల్లే తన తండ్రి మృతి చెందాడని మృతుని కుమారుడు పవన్ ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై కృష్ణయ్య తెలిపారు. ఈ విషయమై ఎంపీవో విజయ్‌కుమార్‌పాల్‌ను సంప్రదించగా మృతుడికి ప్రభుత్వం నుంచి ఇన్సూరెన్స్‌గా రూ.2లక్షల అందిస్తామని తక్షణ సాయంగా రూ.10వేలు అందించినట్లు తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న క్రేన్.. వ్యక్తికి తీవ్ర గాయాలు

మాడ్గుల, ఫిబ్రవరి 19 : బైక్‌ను క్రేన్ ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మాడ్గుల మండలంలోని చంద్రాయన్‌పల్లిలోని రైతువేదిక వద్ద చోటుచేసుకుంది. మండలంలోని కలకొండ నుంచి ఆమనగల్లు వైపు క్రేన్ వెళుతుండగా గిరికొత్తపల్లికి చెందిన కామెల్ల శివకుమార్(తాపీ మేస్త్రీ) నల్లవారిపల్లిలో పనులు ముగించుకొని ఇంటికి బయలుదేరాడు. ఈక్రమంలో చంద్రాన్‌పల్లి మీదుగా బైక్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న క్రేన్ ఢీకొంది. తీవ్ర గాయాలు కావడంతో అతడి కాలు విరిగింది. స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు క్రేన్‌ను స్టేషన్‌కు తరలించారు. బాధితుడి చిన్నాన్న శ్రీను ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.లక్ష విలువైన శ్రీగంధం చెట్టు నరికివేత

యాచారం, ఫిబ్రవరి 19 : మండలంలోని నందివనపర్తిలో కె.జోగిరెడ్డి వ్యవసాయ పొలంలో ఏపుగా పెరిగిన శ్రీ గంధం చెట్టును ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు నరికివేసి అపహరించుకెళ్లారు. అదేవిధంగా మరో చెట్టును నరికేసి అక్కడే వదిలివెళ్లారు. దాదాపు రూ.లక్ష విలువైన చెట్టు దుంగలను ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతు జోగిరెడ్డి చెప్పారు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

ఇబ్రహీంపట్నం సీఐగా సైదిరెడ్డి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19: ఇబ్రహీంపట్నం సీఐగా వి.సైదిరెడ్డి బదిలీపై వచ్చారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న పి.ఆంజనేయులు మలక్‌పేట్ డీఐగా బదిలీపై వెళ్లారు. ఈమేరకు సైదిరెడ్డి సీసీఎస్ మల్కాజిగిరి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

అర్హులందరికీ పింఛన్లు



దివ్యాంగుడి గోడు వింటున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

యాచారం, ఫిబ్రవరి 19 : అర్హులందరికీ ప్రభుత్వం పింఛన్లు ఇస్తుందని, మండలంలో పింఛన్లు అందని వారి నివేదిక అందించాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చెప్పారు. సోమవారం మండలంలోని మాల్‌కు చెందిన పలువురు దివ్యాంగులు, వితంతులు, వృద్ధులు తమకు పింఛన్లు అందక తీవ్ర అవస్థల పాలవుతున్నామని తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్‌రెడ్డిని కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. కలెక్టర్, డీఆర్డీఏ పీడీతో మాట్లాడి అర్హులకు పింఛన్లు అందేలా చూస్తానన్నారు. వి.తిరుమలేష్, శివలింగాచారి, రామలింగం, మల్లేష్, రమేష్ ఉన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

ఆమనగల్లు, ఫిబ్రవరి 19: సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయప్రకాశ్ నగర్ తండా సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మున్సిపల్ ఎడ్మ సత్యం, జడ్పీటీసీలు అనురాధపత్యానాయక్, దశరథ్‌నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంద్ కుమార్, లచ్చిరామ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలకు పరిష్కారం

మహేశ్వరం, ఫిబ్రవరి 19 : రేషన్‌డీలర్ల సమస్యలను పరిష్కరించేదిశగా రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు. మండలంలో పలు పరిశ్రమల శంకుస్థాపనకు వచ్చిన ఆయనకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, రేషన్‌డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సువర్ణలక్ష్మినారాయణగౌడ్ ఆధ్వర్యంలో పలువురు రేషన్‌డీలర్లు వినతిపత్రం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ డీలర్ల సమస్యలను ఏరోజూ పట్టించుకోలేదని, సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి గతంలో మాదిరిగా తొమ్మిది రకాల ప్రజావసరాల వస్తువులను పంపిణీ చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డీలర్లు చంద్రశేఖరరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, విజయ్‌సూర్య, కృష్ణగౌడ్, శివ యాదవ్, బాబు, దినాకర్ తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం : మంత్రి శ్రీధర్‌బాబును సన్మానిస్తున్న మండల రేషన్ డీలర్లు

ప్రజా సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

కందుకూరు : రంగారెడ్డి జిల్లా ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, ఈ ప్రాంతంలోని యువతకు ఉపాధి కల్పించడానికి సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం పనిచేస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడానికి వచ్చిన ఆయన్ను పీసీసీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, దెబ్బగూడ మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణిలు కలిసి ఈ ప్రాంత సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనతో అన్ని వర్గాల ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భాస్కర్‌రెడ్డి, కృష్ణానాయక్, అందుగుల సత్యనారాయణ, రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భగీరథ నీటి సరఫరాకు సత్వర చర్యలు

కొత్తూర్, ఫిబ్రవరి 19 : కొత్తూర్, నందిగామ మండలాల్లో రోడ్డు విస్తరణ పనుల కారణంగా పైపులైన్లు ధ్వంసం కావడం వల్ల పలు గ్రామాలకు నిలిచిపోయిన మిషన్ భగీరథ నీటి సరఫరాను త్వరలో ప్రారంభిస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ మండలాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా అలసత్వంపై ఇటీవల షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసెంబ్లీలో ప్రస్తావించగా ప్రభుత్వం వెంటనే స్పందించి, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించింది. దీంతో మిషన్ భగీరథ సిబ్బంది ఐడీఏ సమీపంలో పాత జాతీయ రహదారి ప్రక్కన మరమ్మత్తులను ప్రారంభించారు. ఈ పనులను సోమవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల్లో నీటి సరఫరా ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి, నాయకుడు బాబర్‌ఖాన్ ఉన్నారు. కాగా, మండలంలోని పెంజర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప గ్లాస్, అల్యూమినియం సామగ్రి దుకాణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణం యాజమాని శ్రీధర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి, కృష్ణ, నాయకులు జనార్ధన్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, శంకరయ్య, రమేష్, కుమ్మరి రమేష్, జగన్, తేజేశ్వర్, అనిల్, కృష్ణ పాల్గొన్నారు.



కొత్తూర్‌లో మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి



ప్రసాద్‌ను సన్మానిస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఫిబ్రవరి 19: పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ఎంగళి ప్రసాద్‌కు సోమవారం ఆమనగల్లు పట్టణంలో అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసాద్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనితవిజయ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్, నాయకులు విజయ్‌రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల నిర్వహణ అభినందనీయం : ఎమ్మెల్యే వీర్లపల్లి

కొందుర్గు, ఫిబ్రవరి 19: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని, ప్రతిభ కలిగిన క్రీడా కారులు వెలుగులోకి వస్తారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ముస్లిం కాలనీలో రూ.20 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డును ప్రారంభించారు. లూర్ధునగర్‌లో రూ.30లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

ఆమనగల్లు : జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఆమనగల్లు కు చెందిన సోనా కరాటే అకాడమి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. జాతీయస్థాయి గ్రాండ్ చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకోవడంతో పాటు పతకాలు సాధించారు. హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన రుద్రమదేవి 4వ జాతీయస్థాయి కరాటే పోటీల్లో కటాస్, స్పారింగ్‌లో సత్తా చాటిన వీరికి ప్రముఖ సినీనటుడు సుమన్ చాంపియన్‌షిప్, షీల్డ్ అందజేశారు. అలాగే శెట్టిపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఆమనగల్లులోని వివేక విద్యాభారతి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. స్కూల్లో వారికి అభినందన కార్యక్రమం ప్రిన్సిపాల్ మహమూద్ అధ్యక్షతన నిర్వహించారు. ఎస్సై బాల్‌రామ్‌నాయక్ పాల్గొన్నారు.

సత్తా చాటిన మాస్టర్ మైండ్స్ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం : బొంగులూరులోని మాస్టర్ మైండ్స్‌స్కూల్ విద్యార్థులు ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో ప్రతిభచాటారు. సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో నలుగురు కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్స్, ముగ్గురు సిల్వర్, మరో ముగ్గురు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు ప్రిన్సిపాల్ సుష్మారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

సంక్షిప్తంగా..

● **ఆమనగల్లు :** ఒక్కరి నేత్ర దానంతో ఇద్దరికి దృష్టి భాగ్యం కలుగుతుందని ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరిక్షిత్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఎనుగొండ రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, ఆమనగల్లు లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో కంటి వైద్యులు 95 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 35 మందికి దృష్టికి లోపం ఉన్నట్లు గుర్తించి ఐఓఎల్ ఆపరేషన్ల నిమిత్తం రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు.

● **మంచాల :** యువత సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆరుట్లలో శ్రీ వేణుగోపాల స్వామి జాతర ఉత్సవాలను పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వమించే క్రీడాపోటీలకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, రావుల బాష, మాసయ్యగౌడ్, దాసరమోని రమేష్, మారసురేష్, సాతిరి ఎల్లేష్, సురేష్, వెంకటేష్, నాగరాజు, శివ, శ్రీను, కిషోర్, వికాస్, లింగస్వామి, శంకర్ పాల్గొన్నారు.

● **ఆమనగల్లు :** ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వసంతను సోమవారం ఆమగనల్లు మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్, పట్టణాధ్యక్షుడు మాణయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో ప్రజల సహకరించాలని కమిషనర్ వసంత కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు వస్పుల శ్రీకాంత్, ఎండీ ఫరీద్, శ్రీశైలం, అలీం, రవీందర్ యాదవ్, కిషన్‌నాయక్, రఫీ, గాజుల శ్రీను, మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

● **కేశంపేట :** బుద్ధిమాద్యం ఉన్న పిల్లలపట్ల వారి తల్లితండ్రులు జాగ్రత్త వహించాలని కేశంపేట ఏపీఎం భగవంతు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో బుద్ధిమాద్యం గల పిల్లల తల్లితండ్రులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 0-60వ సంవత్సరాల వయస్సు గల దివ్యాంగులకు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, ప్రత్యేక విద్యావిధానం అమలు చేస్తున్నట్లు వివరించారు. మానసిక పునరావాస కేంద్రాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. స్పెషల్ ఎడ్యూకేటర్ కవిత, సీసీ నర్సింహా, యాదయ్య, సీఆర్‌పీ అనిత, వసంత తదితరులున్నారు.

● **యాచారం :** తనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉన్నత పాఠశాల పురోభివృద్ధికి కృషి చేస్తానని చింతపట్ల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కాసం సురేష్ చెప్పారు. సోమవారం తన ఇద్దరు కుమారులకు పాఠశాలలో ఉపాధ్యాయులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా గత ఏడాది పదోతరగతిలో 9.0 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5వేల నగదు అందించారు. పాఠశాల సమస్యలు తీర్చడానికి తాను ఎల్లపుడు అందుబాటులో ఉంటామన్నారు. ప్రధానోపాధ్యాయులు శోభాదేవీ, పీఈటీ సాబేర్, ఉపాధ్యాయులు అ రుణ, జ్యోతి, జయశ్రీ తదితరులున్నారు.

● **ఆమనగల్లు :** ఉదయ్ నగర్ కాలనీలోని ఎల్లమ్మ ఆలయంలో కొమురవెల్లి మల్లన్న కల్యాణం నిర్వహించారు. జల్లెల్ల లలితజంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ బాల్‌రామ్‌నాయక్ హాజరయ్యారు. మల్లన్న కల్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

● **కందుకూరు :** పశువులకు గర్భకోశ వ్యాధి టీకాలను, లేగ దూడలకు నట్టల నివారణ మందులను వేయించాలని రాచులూరు పశువైద్యాధికారి డాక్టర్ షయిన్‌షేక్ చెప్పారు. వావిల్లకుంట తండాలో ఉచిత వైద్యశిబిరంలో భాగంగా 29లేగ దూడలకు నట్టల నివారణ మందులు, 13 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స చేసినట్లు తెలిపారు. లేమూరు పశువైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి, సిబ్బంది సామయ్య రమేష్, లింగం, యాదయ్య పాల్గొన్నారు.

● **ఆమనగల్లు :** రాష్ట్ర వక్ఫ్ బోర్డు నూతన చైర్మన్‌గా సయ్యద్ అజ్మతుల్లా నియామకం పట్ల కేఎస్‌ఆర్ సేవాదల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్‌బాబా హర్షం వ్యక్తం చేశారు. అజ్మతుల్లాను నియమించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు.

తాగునీటి సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుకన్యబాషా

యాచారం, ఫిబ్రవరి 19 : వేసివిలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతీ గ్రామానికి అదనంగా తాగు నీరందించాలని యాచారం ఎంపీపీ సుకన్యబాషా మిషన్‌భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. జనం తాగు నీటికోసం ఇబ్బంది పడకుండా అదనంగా తాగు నీరందించాలని అధికారులను ఆదేశించారు. పైప్‌లైన్ లీక్ అయిన వెంటనే బాగు చేయించాలని సూచించారు. ఎంపీడీవో నరేందర్‌రెడ్డి. ఎంపీవో ఉమారాణి, తహసీల్దార్ అయ్యప్ప, ఏపీవో లింగయ్య, పంచాయతీ రాజ్ డీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ ఉస్మాన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజు, ఏఈ రజిత తదితరులున్నారు.

ప్రభుత్వ బడుల్లో సమస్యలు పరిష్కరించాలి



పాఠశాలను ప్రారంభిస్తున్న సోనూసూద్

శంషాబాద్, ఫిబ్రవరి 19 : ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రముఖ సినీనటుడు, సామాజికవేత్త సోనూసూద్ అన్నారు. శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని హరిజనవాడ బస్తీలో శిధిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాలను సామాజికవేత్త, శంషాబాద్‌కు చెందిన సిద్ధారెడ్డి రూ.60లక్షల నిధులు కేటాయించి ఆధునికంగా తీర్చిదిద్దారు. పాఠశాలను సోమవారం సోనూసూద్ ప్రారంభించారు. ఎంపీ రంజిత్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డిలు పాల్గొన్నారు. మండల విద్యాధికారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో సోనూసూద్ మాట్లాడుతూ పాఠశాల భవనం తెలుగు, హిందీ సినిమాల కంటే చాలా పెద్దదన్నారు. ఆ సినిమాలు వందల, వేల కోట్ల రూపాయల వ్యాపారం చేసినా ఈ స్కూల్ ముందట చిన్నదేనని అన్నారు. సిద్ధారెడ్డి సేవలు అభినందనీయమని అన్నారు. వైస్ చైర్మన్ బండిగోపాల్‌యాదవ్, కౌన్సిలర్లు మేకల వెంకటేష్, అజయ్, అమృతారెడ్డి తో పాటు పలు పార్టీల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఆమనగల్లు, ఫిబ్రవరి 19: గిరిజనుల సంక్షేమం, తండాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. కడ్తాల మండలం బోయిన్‌గుట్ట తండాలో మండల పరిషత్ నిధుల నుంచి రూ.5 లక్షల తో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఎంపీటీసీ పాలకుర్ల రాములు తో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా తండాలో పర్యటించి గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈజీఎస్ పథకం ద్వారా మండలంలో 43 సీసీ రోడ్లకు గాను రూ.2.20 కోట్లు మంజూరైనట్లు ఎంపీపీ తెలిపారు. ఎంపీటీసీ రాములు, నాయకులు సోమ్లనాయక్, మోతీలాల్, విజేందర్, రఘు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో బీఆర్ఎస్ ఖాళీ : కేఎల్లార్

మహేశ్వరం, ఫిబ్రవరి 19 : కాంగ్రెస్ గాలికి మహేశ్వరంలో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో విజయఢంకా మోగించడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం అమీర్‌పేటలో పార్టీ సీనియర్ నాయకుడు మర్యాద మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ మండల ఆత్మీయసమ్మేళనం జరిగింది. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరవేయడానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తేవాలని పిలుపునిచ్చారు. దేప భాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మాజీ ఎంపీపీ కె. రఘుమారెడ్డి, కూనయాదయ్య, మురళీధర్‌రెడ్డి, కృష్ణానాయక్, పాండునాయక్, కాకి ఈశ్వర్‌ముదిరాజ్, డి. శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, జి. జంగయ్య, అంజయ్య, యాదయ్య, రాజు, నర్సింహా, ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్